# సాంఘిక శాస్త్రం – పేపర్ – 2

సమయం: 2 గం॥ 45 ని॥లు　　　　　　　　　　　　　　　　　　మార్కులు: 40

---

## విభాగం – 1　　　　　　　　　　　　　　　　　　7 × 1 = 7

1) సమాఖ్య రాజ్యం రెండు లక్షణాలను రాయండి.

2) దేశ విభజన వల్ల తలెత్తిన ఏదైనా ఒక సమస్యను పేర్కొనండి.

3) తీవ్ర ఆర్థిక మాంద్యం వల్ల ఏర్పడిన పరిణామాలను పేర్కొనండి.

కాల పట్టికను అధ్యయనం చేసి కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

| కాల పట్టిక | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం, ఆగస్టు 1 | – 1914 |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | – 1918 |
| వర్సయిల్స్ ఒప్పందం | – 1919 |
| జర్మనీలో హిట్లర్ ప్రాభవం | – 1933 |
| రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం | – 1939 |
| ఐక్యరాజ్య సమితి ఏర్పాటు | – 1945 |
| రెండో ప్రపంచ యుద్ధం ముగింపు, ఆగస్టు | – 1945 |

4) మొదటి ప్రపంచ యుద్ధం ఏ సంవత్సరాల మధ్య జరిగింది?

5) మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన సంస్థ ఏది?

6) రెండో ప్రపంచ యుద్ధానికి కారకుడు ఎవరు?

7) రెండో ప్రపంచ యుద్ధ కాలం ఏది?

www.sakshieducation.com

## విభాగం – 2 $6 \times 2 = 12$

8) భారత జాతీయ సైన్యంలో భారత సైనికులు చేరడానికి కారణాలేమిటి?

9) భారతదేశ సమాఖ్య వ్యవస్థలోని ఏవైనా నాలుగు ప్రత్యేకతలను తెల్పండి.

10) కింది చిత్రపటాన్ని గమనించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ) మొత్తం ఎన్ని స్థానాలకు 1962లో ఎన్నికలు జరిగాయి?

బి) 1962 ఎన్నికల్లో ఏ పార్టీకి అత్యధిక సీట్లు వచ్చాయి?

11) ప్రపంచ యుద్ధాలలో మిత్ర రాజ్యాల, అగ్ర రాజ్యాల, కేంద్ర రాజ్యాల కూటములలో భాగస్వామ్యులైన దేశాలతో కూడిన పట్టికను తయారు చేయండి. ఆస్ట్రేలియా, యు.ఎస్.ఎస్.ఆర్ (రష్యా), జర్మనీ, బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, యు.ఎస్.ఎ.

12) మహాత్మగాంధీలో మీకు నచ్చిన గుణం ఏది? ఎందుకు?

13) యుద్ధాల పరిణామాలను ప్రజలకు తెలపాలని మీరు అనుకున్నారు. మీరు తయారు చేసే పోస్టర్‌లో ఏఏ అంశాలను పొందుపరుస్తారో నాలుగింటిని పేర్కొనండి.

విభాగం – 3 **4 × 4 = 16**

14) ఎ) రష్యన్ విప్లవం ఆ సమాజంలో ఎన్నో మార్పులు తెచ్చింది. అవి ఏమిటి? వాళ్ల ఎదుర్కొంటున్న సవాళ్లు ఏమిటి?

(లేదా)

బి) రాష్ట్ర, కేంద్ర సమాచార కార్యాలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వడానికి గల కారణాలు ఏమిటి?

15) ఎ) స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటిష్ వారిని పారద్రోలడమే రాజకీయ పార్టీల పని. ప్రస్తుతం మన దేశంలోని వివిధ రాజకీయ పార్టీలు ఏ పనులు చేస్తున్నాయో తెలపండి.

(లేదా)

బి) పొరుగు దేశాలతో శాంతి, సంబంధాలు నెలకొల్పడానికి మనదేశం చేపట్టాల్సిన చర్యలను సూచించండి.

16) ఎ)




1) ఈ గ్రాఫ్ దేని గురించి తెలుపుతుంది?

2) అత్యధిక యుద్ధ మరణాలు ఏ శతాబ్దంలో జరిగాయి? ఎన్ని?

3) యుద్ధ మరణాల పెరుగుదల ఏ శతాబ్దంలో తక్కువగా ఉంది?

4) ప్రతి శతాబ్దంలో యుద్ధ మరణాల పెరుగుదలను సూచిస్తుంది. ఈ విషయం ఏ పరిణామాను సూచిస్తుంది. (లేదా)

బి) పక్కనున్న గ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.



1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు,లండన్, 1978)

1) ఇచ్చిన గ్రాఫ్ దేనిని తెలుపుతుంది?

2) అత్యధికంగా ఆయుధాలు తయారైన సంవత్సరం ఏది?

3) ప్రతి 10 సం॥లకి సైనిక ఖర్చు ఎందుకు పెరిగి ఉంటుంది?

4) ఆయుధాలపై ధనాన్ని ఖర్చు చేసిన ప్రధాన దేశాలేవి?

17) ఎ) ప్రపంచ పటంలో కింది దేశాలను గుర్తించండి.

1) జర్మనీ 2) అమెరికా సంయుక్త రాష్ట్రాలు 3) చైనా 4)దక్షిణాఫ్రికా

(లేదా)

1) ఫ్రాన్స్ 2) రష్యా 3) భారతదేశం 4) ఇటలీ

## విభాగం – 4 　　　　10 × 1/2 = 5

18) కొత్త ఒప్పందం విధానాన్ని ప్రతిపాదించిన అమెరికా అధ్యక్షుడు ( )

ఎ) ఆర్.రీగన్ 　 బి) డబ్ల్యూ.విల్సన్ 　 సి) ఎఫ్.డి.రూజ్‌వెల్ట్ 　 డి) ఎ.లింకన్

19) పంచశీల ఒప్పందం పై సంతకం చేసిన దేశాలు ( )

ఎ) భారత్, చైనా 　 బి) చైనా, జపాన్

సి) రష్యా, జపాన్ 　 డి) జపాన్, కొరియా

20) న్యాయసేవలు అందించడానికి విధివిధానాలు, సూత్రాలు రూపొందించే అత్యున్నత సంస్థ ( )

ఎ) PIO 　 బి) లోక్ అదాలత్

సి) కోర్టులు 　 డి)జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ

21) హరిత విప్లవం అంటే ( )

ఎ) చెట్లు పెంచడం 　 బి) ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచడం

సి) ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించడం 　 డి) చెట్లు నరకడం

22) మీరా పైబీ ఉద్యమం ముఖ్య ఉద్దేశం ( )

ఎ) లూగి బజారులో గొడవ చేయకుండా నివారించడం

బి) మణిపూర్ స్వాతంత్రోద్యమం కొరకు

సి) పర్యావరణ పరిరక్షణ కొరకు

డి) మానవ హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఉద్యమించడం

23) మొదటి ప్రపంచ యుద్ధ కాలం ( )

ఎ) 1914 – 1918 　 బి) 1914 – 1919 　 సి) 1939 – 1942 　 డి) 1939 – 1945

www.sakshieducation.com

24) రాజ్యాంగ ప్రవేశికలో లేనివి ( )

ఎ) లౌకిక బి) సామ్యవాద సి) సర్వసత్తాక డి) సమాఖ్య

25) ఐక్యరాజ్యసమితి విద్యా విషయానికి చెందిన సంస్థ ( )

ఎ) UNESCO బి) UNICEF సి) WHO డి) FAO

26) ప్రచ్ఛన్న యుద్ధం ఈ రెండు కూటముల మధ్య జరిగింది ( )

ఎ) NATO - CENTO బి) USA - NAM

సి) USA - USSR డి) USSR – WARSA

27) భారత్ – చైనా మధ్య గల సరిహద్దు రేఖా ( )

ఎ) రాండ్ క్లిఫ్ బి) డ్యూరాండ్ సి) మెక్ మోహన్ డి) మన్నార్ సింధు సాకా

www.sakshieducation.com